రెండోరోజూ పోటెత్తిన భక్తులు

అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

కౌటాల, డిసెంబర్ 2 : కౌటాల మండల కేంద్రంలోని కంకలమ్మ గుట్టపై గల స్వయంభూ శ్రీ కంకలమ్మ –కేతేశ్వర స్వామి జాతరలో రెండోరోజూ సోమవారం భక్తుల తాకిడి పెరిగింది. అమ్మవారి దర్శనం అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలను అందించారు. జాతరలో ఏర్పాటు చేసిన దుకాణాల్లో వస్తువులు కొనుగోలు చేశారు. పిల్లల ఆట వస్తువులు, గృహోపకరణాల అమ్మకాల దుకాణాలతో ఆలయ ప్రాంగణం రద్దీగా మారింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు సౌకర్యాలు కల్పించారు. అమ్మవారిని ఇందిరానగర్ స్వయంభూ మహాంకాళీ దుర్గాదేవి ఆలయ పూజారి దేవార వినోద్, పలు గ్రామాల్లోని భక్తులు దర్శించుకున్నారు.

భక్తిశ్రద్ధలతో పాలిపాడ్యమి వేడుకలు

కోనేరులో దీపాలు వదులుతున్న మహిళలు

బెల్లంపల్లి, డిసెంబర్ 2 : మండలంలోని కన్నాలలోని శ్రీ బుగ్గరాజరాజేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం భక్తులు పాలిపాడ్యమి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. బుగ్గ ఆలయ చైర్మన్ మాసాడి శ్రీదేవి ఆధ్వర్యంలో కార్తీక మాసం ముగింపు రోజు ఆలయ ఆవరణలో దీపాలు వెలిగించి, కోనేటిలో వదిలారు. ఆలయంలో గణపతి, రుద్రాభిషేకం, ఇతర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

బెల్లంపల్లి ఏరియాలో 135 శాతం ఉత్పత్తి



ఉత్పత్తి వివరాలు వెల్లడిస్తున్న బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్

రెబ్బెన, డిసెంబర్ 2 : బెల్లంపల్లి ఏరియాలోని గనుల్లో నవంబర్ నెలలో 135 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం శ్రీనివాస్ తెలిపారు. గోలేటిలోని జీఎం కార్యాలయంలో సోమవారం ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు వెల్లడించారు. 2.50 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 135 శాతంతో 3.39 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. వార్షిక ఉత్పత్తి పరంగా ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు 21.80 లక్షల టన్నులకు గాను, 91 శాతంతో 19.78 లక్షల టన్నులు సాధించినట్లు వివరించారు. గోలేటి ఓసీపీ ప్రారంభానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని, అటవీ అనుమతులు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. సమావేశంలో ఏరియా ఎస్వోటూ జీఎం రాజమల్లు, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్ కుమార్ బెహరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి పాల్గొన్నారు.

చిరుత పాదముద్రల గుర్తింపు

రెబ్బెన, డిసెంబర్ 2 : అటవీ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని రెబ్బెన డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బాణేశ్ సూచించారు. తక్కలపల్లి సెక్షన్ అమీన్‌గూడ, తక్కలపల్లి బీట్‌ల పరిధిలోని అటవీ ప్రాంతంలో చిరుతపులి సంచారం ఉన్నట్లు గ్రామస్తులు తెలుపడంతో అటవీశాఖ అధికారులు సోమవారం కొత్తగూడ, రోళ్లపహాడ్ గ్రామాలకు దగ్గరలోని అటవీ ప్రాంతంలో పరిశీలించారు. చిరుతపులి పాదముద్రలు గుర్తించారు. కొత్తగూడ గ్రామ సమీపంలోని అటవిలో నాలుగు రోజుల క్రితం అడవి పందిని చిరుతపులి చంపగా, పంది అనావాళ్లను గ్రామస్తులు గమనించి తమకు సమచారం అందించారని ఆయన తెలిపారు. జెండాగూడ, రోళ్లపహాడ్, గొర్రెగుట్ట, తుంగెడ, రౌటసంకేపల్లి, ఆర్‌అండ్‌ఆర్‌నగర్, ఇట్యాల, జగన్నాథపూర్ తదితర ప్రాంతాల్లో అవగాహన కల్పించినట్లు చెప్పారు. గోలేటి సెక్షన్ ఆఫీసర్ సద్దాం, బీట్ అఫీసర్లు దేవేందర్, తిరుపతి, స్వాతి, శ్రీలత, సురేందర్, వెంకటేశ్, సద్దాం పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు

పోటీల్లో పాల్గొన్న చిన్నారి కళాకారులు

మందమర్రి, డిసెంబర్ 2 : మందమర్రి పట్టణంలోని సింగరేణి సీఈఆర్ క్లబ్‌లో టాలెంట్ నృత్య కళానిలయం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి బాల ప్రతిభ కళోత్సవ పోటీల్లో చిన్నారుల పోటాపోటీ నృత్యాలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు శాస్త్రీయం, జానపదం, సినీ గేయాలతో పాటు ఫ్యాన్సీషో పోటీల్లో ప్రతిభ కనబర్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సునార్కర్ రాంబాబు, ముడారపు శేఖర్, గుడికందుల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ పోటీలకు ఎంపిక

కోటపల్లి, డిసెంబర్ 2 : రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ మానక్ పోటీలకు కోటపల్లి మండలం అన్నారం జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు చరణ్ తేజ, శ్రావణ్ కుమార్ ఎంపికయ్యారని గైడ్ టీచర్ సురేందర్ సోమవారం తెలిపారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. విద్యార్థులతో పాటు, గైడ్ టీచర్‌ను అదనపు కలెక్టర్ మోతీలాల్, డీఈవో యాదయ్య, హెచ్‌ఎం రమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

జన్నారం, డిసెంబర్ 2 : జన్నారం ప్రభుత్వ బాలుర పాఠశాలకు చెందిన బోయిని సాయితేజ రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికైనట్లు ఎంఈవో నడిమెట్ల విజయ్‌కుమార్ తెలిపారు. ప్రాజెక్ట్‌లో వరదనీరు అధికంగా చేరి, గేట్లు తెరుచుకోకపోతే ఆ నీటిని తోడివేసి ప్రాజెక్ట్‌ను రక్షించే అంశంపై జిల్లాస్థాయిలో ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. సాయితేజను ఎంఈవోతో పాటు, ఉపాధ్యాయులు అభినందించారు.

బెల్లంపల్లిలో సినీ నటుడు సందడి

టీ స్టాల్‌లో టీ తాగుతున్న సినీ నటుడు ఆనంద్ భారతి

బెల్లంపల్లి, డిసెంబర్ 2 : సినీ నటుడు ఆనంద్ భారతి.. బెల్లంపల్లి పట్టణంలోని మార్కెట్ ఏరియాలో సోమవారం సందడి చేశారు. కాంటా ఏరియాలోని ఓ టీ స్టాల్‌లో తన మిత్రబృందంతో కలిసి టీ తాగారు. టీ హైదరాబాద్‌లో తాగిన రుచి ఉందని కితాబిచ్చారు. టీ స్టాల్ నిర్వాహకుడు ఉస్మాన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అడిగి తెలుసుకొని ప్రత్యేకంగా అభినందించారు.

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్ : అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శ్రీనివాస్‌రావు

నస్పూర్ : మంచిర్యాలలో కలెక్టర్ కుమార్ దీపక్

దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 2 : ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, అర్జీదారులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో..

జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు ప్రజావాణి నిర్వహించి వివిధ మండలాల అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వెంటనే సంబంధిత స్టేషన్‌కు ఫోన్‌చేసి, సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు తదితరులున్నారు.

సమన్వయంతో పరిష్కరించాలి : మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, డిసెంబర్ 2 : ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను అధికారులు సమన్వయంతో త్వరగా పరిష్కరించాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో మంచిర్యాల, బెల్లంపల్లి ఆర్డీవోలు శ్రీనివాస రావు, హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్, చెన్నూర్, దండేపల్లి, బెల్లంపల్లి, మందమర్రి, కన్నెపల్లి ప్రాంతాల ప్రజలు దరఖాస్తులు అందజేశారు. బెల్లంపల్లిలోని కాసిపేట సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాల సమీపంలో గ్యాస్ గోదాం ఉన్నదని, ముందస్తు జాగ్రత్తలు తీసుకొని కళాశాలను మరో ప్రాంతానికి తరలించాలని రాజశేఖర్ దరఖాస్తు అందజేశారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ సర్వే డబ్బు ఇప్పించాలి

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 2 : జిల్లాలో గతంలో చేసిన కుష్టు, పల్స్ పోలియో, ఎండీఏ సర్వేలకు సంబంధించిన పెండింగ్ డబ్బు ఇప్పించాలని ఆశ కార్యాకర్తల సంఘం జిల్లా అధ్యక్షురాలు ఆకుల వాణి కోరారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యదర్శి అల్లి సునిత, ఆశ కార్యకర్తలు శ్రీలత, స్వప్న, సుజాత, లీల, పద్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలి

దండేపల్లి, డిసెంబర్ 2 : ప్రజావాణికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువ జన సంఘం ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతి పత్రం అందచేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, భూ సంబంధిత, విద్యుత్, ఎస్సీ కాలనీలో మురుగు నీటి సమస్యలు పరిష్కారించాలని కోరారు. నాయకులు బొమ్మెన మహేశ్, అక్కల సురేశ్, కొ ల్లూరి రవికుమార్, అధ్యక్షుడు జిల్లపెల్లి రాజశేఖర్ కార్యదర్శి, దుట సాయికుమార్, యూత్ అధ్యక్షుడు ప్రశాంత్, దుర్గా ప్ర సాద్, వినయ్ రాజ్, మండలాధ్యక్షుడు మంతెన నవీన్, లింగంపల్లి, మహేశ్, జూల రమేశ్ పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ చేపట్టాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 2 : జాతీయ రహదారి నుంచి జిల్లా కేంద్రానికి వచ్చే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని వెంకటేశ్ ధోత్రే అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి నుంచి జిల్లా కేంద్రానికి వచ్చే దారిలో తరచూ ప్రమాదాలు జరుగుతుండగా, సోమవారం కలెక్టర్ నేషనల్ హైవే మేనేజర్ రంజన్‌కుమార్, ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ రోడ్డు నుంచి పట్టణానికి వచ్చే దారి గుండా మూలమలుపు ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, ఆయా ప్రాంతాల్లోని ఎత్తైన ప్రాంతాన్ని చదును చేసి రోడ్డును విస్తరించాలని అధికారులకు సూచించారు. భారత్ పెట్రోల్ పంపు సమీపంలో ఉన్న యూ–టర్న్‌ను మూసి వేయించాలని

హైవే అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. సాయిబాబా ఆలయ సమీపం నుంచి నేషనల్ హైవే వరకు అప్రోచ్ రోడ్డుపై బీటీ వేయాలని సూచించారు. రోడ్డు వెడల్పులో సమాధులు కోల్పోతుండడంతో వారి పేరున మొక్కలు నాటాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కరుణాకర్, మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, పంచాయతీరాజ్ ఈఈ ప్రభాకర్ పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల

అఖిల గాండ్ల తెలికుల ఆరాధ్య దైవం, భక్త తుకారాం అభంగాల రచయత సంతాజీ జగ్నాడే మహారాజ్ 400 జయంతి వేడుకలు ఈ నెల 8వ తేదీన నిర్వహించనుండగా, పోస్టర్‌ను సోమవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే ఆ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిల గాండ్ల తెలికుల సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు హివ్రే సందీప్, నాయకులు శ్రీనివాస్, ఆకాశ్, మురళి కృష్ణ, సంతోష్, పోచన్న, ఆనంద్ రావు, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్ క్లినిక్ సేవలు ప్రారంభం

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 2 : ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ట్రాన్స్ జెంటర్ అంబులెన్స్ సర్వీస్, పారామెడికల్ కోర్సు, మైత్రి ట్రాన్సజెండర్ క్లినికల్‌ను సోమవారం మంచిర్యాల జిల్లా ప్రభుత్వ దవాఖానలో వర్చువల్ విధానంలో ప్రారంభించారు. డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ సల్ల మహేశ్, జీజీహెచ్ సూపరింటెండెంట్ హరీశ్ చంద్రారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి స్వరూప, ఆర్‌ఎంవోలు భీష్మా, శ్రీమన్నారయణ,

మంచిర్యాల అర్బన్ : కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్యాధికారులు

శ్రీధర్, ఉప వైద్యాధికారులు సుధాకర్, అనిత, డెమో వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది, ఆశకార్యకర్తలు, ట్రాన్స్‌జెండర్లు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌లో..

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 2 : ప్రభుత్వం ట్రాన్స్ జెండర్ల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మైత్రి ట్రాన్స్ క్లినిక్‌ను సిర్పూర్ ఎమ్మెల్యే

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్ : క్లినిక్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

పాల్వాయి హరీశ్‌బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, దవాఖాన పర్యవేక్షకులు, సఖి సిబ్బంది, ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు.

'హామీల అమలులో కాంగ్రెస్ మోసం'

మంచిర్యాల (ఏసీసీ), డిసెంబర్ 2 : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీ రఘునాథ్ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చార్జిషీట్ విడుదల చేశారు. రైతులు, మహిళలు, నిరుద్యోగ యువత, వృద్ధులకు అనేక హామీలిచ్చినా ఒక్కటి కూడా అమలు చేయలేదని దుయ్యబట్టారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు, అభివృద్ధి పేరుతో అరాచకం చేస్తున్నారని, అల్లర్లను ప్రేరేపిస్తూరని విమర్శించారు. ఎలాంటి నోటీసులు లేకుండా వ్యాపారస్తులపై కక్షతో కూల్చివేతలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో గెలిచాక పట్టణంలో టూ టౌన్ రైల్వే వంతెన, వంద రోజుల్లో ఎల్లంపెల్లి భూ నిర్వాసితుల పెండింగ్ బకాయిల చెల్లింపులంటూ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో గోదావరిపై వంతెన టెండర్ పిలువగా, కమీషన్ల కోసమే ఆ కాంట్రాక్టును రద్దుచేశారని విమర్శించారు. దీంతో రెండు జిల్లాల ప్రజలు రవాణా కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి పురుషోత్తం, రజనీశ్ జైన్, ఆరుముళ్ల పోశం, పట్టి వెంకటకృష్ణ, గుండా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రగా శబరిమల వెళ్లొచ్చిన భక్తులు

శ్రీరాంపూర్, డిసెంబర్ 2 : శ్రీరాంపూర్ కాలనీకి చెందిన అయ్యప్ప దీక్షాపరులు బోడ రామకృష్ణ, ఖమ్మం ఐలయ్య 47 రోజులు పాదయాత్రగా శబరిమలకు వెళ్లి, సోమవారం తిరిగి వచ్చారు. వీరికి శ్రీరాంపూర్ కాలనీ బస్టాండ్ వద్ద అయ్యప్ప భక్తులు, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ (ఏబీఏపీ) శ్రీరాంపూర్ అధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సాదు వీరభద్రస్వామి, ఉపాధ్యక్షుడు చకిలం శ్రావణ్ చంటీ, జిల్లా పీఆర్ఏ భాస్కర్ల రాజేశం భక్తులు, మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు.

8న ఐక్య మెగా క్రిస్మస్ వేడుకలు

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 2: నస్పూర్ మండల కోల్ బెల్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో 8న ఐక్య మెగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించనున్నట్లు రెవరెండ్ పాస్టర్ లుక్‌జాన్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం సీసీసీ నస్పూర్‌లో క్రైస్తవులు శాంతిర్యాలీ శారు. సీసీసీ కార్నర్ నుంచి సీసీసీ టౌన్‌షిప్ మీదుగా నందనవనం పార్కు, నాగార్జునకాలనీ, నస్పూర్‌కాలనీ తెలంగాణ విగ్రహం వరకు కొనసాగింది. అశోక్‌పాల్, సామ్యేల్, రత్నకుమార్, కమలాకర్, మోజెస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు సిద్ధం

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 2 : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం (ఈ నెల 3వ తేదీ) పురస్కరించుకొని కలెక్టరేట్‌లో ఘనంగా వేడుకలను నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు వేడుకలు నిర్వహిస్తామని, అధికారులు, దివ్యాంగులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపాలి

నస్పూర్, డిసెంబర్ 2 : సీఎం కప్ పోటీల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపాలని మంచిర్యాల జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్‌వీరు పేర్కొన్నారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సోమవారం డీఈవో యాదయ్య అధ్యక్షతన పోటీలపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు 7, 8 తేదీల్లో గ్రామ, 10 నుంచి 12 వరకు మండల, 16 నుంచి 21 వరకు జిల్లాస్థాయిల్లో పోటీలు ఉంటాయన్నారు. ప్రతిభ చూపిన వారికి 27 నుంచి జనవరి 2 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికచేయనున్నట్లు తెలిపారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలను వివరించారు. ఒలింపిక్ కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రమేవ్, కబడ్డీ కార్యదర్శి రాంచందర్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు, పీడీలు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

కోటపల్లి, డిసెంబర్ 2 : కోటపల్లి మండలం కొండంపేటలో సోమవార వాలీబాల్ పోటీలను మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ పోటు రాంరెడ్డి ప్రారంభించారు. మూడు రోజుల పాటు ఈ పోటీలు కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నాయకులు నీల మనోహర్, నీల వెంకన్న, ఆరె బాపు, బోగె భూమయ్య, కందుగుల పోచం, పీడీ మల్లేశ్, నిర్వాహకులు ఆరె ప్రశాంత్, గడ్డం రాజేందర్, నైతం రాజేశ్ పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు క్రీడా పోటీలు

మందమర్రి, డిసెంబర్ 2 : మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల ఆవరణలో సోమవారం మనోవికాస్ పాఠశాలలోని మానసిక దివ్యాంగ విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. మందమర్రి ఏరియా డీవైపీఎం ఎండీ ఆసీఫ్, క్రీడల గౌరవ కార్యదర్శి కార్తీక్, మనోవికాస్ ప్రత్యేక పాఠశాల ఇన్‌చార్జి సురేఖ జెండా ఊపి ప్రారంభించారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వయోజన విద్యా కేంద్రాల ఏర్పాటు

లక్షెట్టిపేట, డిసెంబర్ 2 : మండలంలోని మిట్టపెల్లి గ్రామంలో న్యూలైఫ్ ప్రేయర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం నిరక్షరాస్యుల కోసం వయోజన విద్యా కేంద్రాలను ఏర్పాటు చేశారు. సొసైటీ అధ్యక్షుడు బొడ్డు రవిజోసెఫ్, సేవా భారత్ ఏరియా కోఆర్డినేటర్ శ్యామ్ రిజాయిస్ ప్రారంభించారు. అనంతరం పలువురికి విద్యా సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు చరణ్‌తేజ, వరలక్ష్మి, సుమలత, రాణి, రాధిక, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

'సింగరేణి పరిరక్షణ చర్యలేంటి'

బెల్లంపల్లి, డిసెంబర్ 2 సింగరేణి పరిరక్షణకు ఏడాది కాలంగా ఎలాంటి చర్యలు తీసుకున్నారో పెద్దపల్లి జిల్లాలో నిర్వహించే సభలో సీఎం రేవంత్‌రెడ్డి వివరించాల్సిన అవసరం ఉందని సింగరేణి ఐక్యవేదిక సంఘం నాయకులు చాంద్ పాషా, మణిరామ్ సింగ్ డిమాండ్ చేశారు. సింగరేణి గని కార్మిక సంఘం కార్యాలయంలో సోమవారం మాట్లాడారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. నాయకులు అంబాల మహేందర్, రాజాబాబు, పోచమల్లు, రాజన్న, శంకర్ పాల్గొన్నారు.

'రక్షణలో అటవీ అధికారులు విఫలం'

కాగజ్‌నగర్, డిసెంబర్ 2 : అటవీ జంతువుల భారి నుంచి ప్రజలు, మూగజీవలను రక్షించడంలో అటవీశాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు విమర్శించారు. ఆయన నివాసంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. పెద్దపులి ఒక ప్రాంతంలో సంచరిస్తే అటవీశాఖ సిబ్బంది మరో ప్రాంతంలో తనిఖీలు చేయిస్తున్నారని ఆరోపించారు. మూడేళ్లలో నియోజకవర్గంలోని పలు మండలాల్లో పెద్దపులి, ఏనుగు దాడుల్లో ఐదుగురు అభాగ్యులు తమ ప్రాణాలను కోల్పోయారని పేర్కొన్నారు. తాజాగా సిర్పూర్ నియోజకవర్గంలో పెద్దపులి కదలికలను గుర్తించకుండా జనాలను ఇబ్బందులకు గురి చేయడమేమిటని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిందం శ్రీనివాస్, దెబ్బెటి శ్రీనివాస్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, డిసెంబర్ 2 : జమ్మూ కశ్మీర్‌లో 5వ తేదీ నుంచి 12వ తేదీ వరకు పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే 68వ జాతీయస్థాయి ఫుట్‌బాల్ (అండర్–17) పోటీలకు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాల/కళాశాల విద్యార్థులు మధుప్రియ, ఆర్తి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అనిత తెలిపారు. గత నెలలో మెదక్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. వీరిని ఫుట్‌బాల్ కోచ్ రవికుమార్, పీఈటీలు, సిబ్బంది అభినందించారు.

మీ సేవ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడిగా సత్యనారాయణ

మందమర్రి, డిసెంబర్ 2 : తెలంగాణ మీ సేవ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడిగా మందమర్రి పట్టణానికి చెందిన నిర్వాహకుడు కొత్తపల్లి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. మంచిర్యాల పట్టణంలోని చున్నంబట్టి వాడ లయన్స్ క్లబ్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఎంపిక చేశారు. ప్రధాన కార్యదర్శిగా అంకం వాసు, ఉపాధ్యక్షుడిగా జాడి జనార్ధన్, గుండ ప్రవీణ్ కుమార్, కోశాధికారిగా చిలుక మారి కేశవులు, మీడియా కన్వీనర్‌గా కొంపెల్లి సతీశ్ ఎంపికయ్యారు. మంచిర్యాల, బెల్లంపల్లి నియోజక వర్గాల అధ్యక్షులుగా మద్దె చేరాలు యాదవ్, బోడ సతీశ్, మోరె సంపత్ ఎంపికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు బైరి శంకర్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మోహీద్‌లు పాల్గొన్నారు.

ప్రోత్సాహక బహుమతులు

శ్రీరాంపూర్, డిసెంబర్ 2 : శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే 5గనిలో అత్యధిక ఉత్పత్తికి కృషిచేసిన కార్మికులకు సోమవారం గనిపై డీవైజీఎం శ్రీధర్, గని మేనేజర్ సుధీర్ ప్రోత్సాహక బహుమతులు అందించారు. సీఎండీ బలరాం ప్రవేశపెట్టిన ప్రోత్సాహక బహుమతులు కార్మికుల్లో నూతనోత్సాహం నింపుతున్నాయని పేర్కొన్నారు. నవంబర్ నెలలో ఏ రిలే ఉద్యోగులు అత్యధిక ఉత్పత్తి సాధించడంతో వారికి బహుమతులు అందిచ్చ